# - పెళ్ళంటే బొమ్మలాటకాదు -

* రచన : నందివాడ శాంతకుమారి *

పెళ్ళంటె బొమ్మలాటకాదు అన్నాడు రాజేశ్వరరావు. అవునవును బొమ్మలాటకాదు. మనుషులాట అంది కాంతమ్మ.

ఒక ఇంటిపిల్లను మనింటికి కోడలిగా తెచ్చుకున్నామంటే ఎంత గౌరవంగా చూడాలి, అలాగ చూపినపుడే ఆ కోడలికి అత్త మీద ప్రేమ, గౌరవం ఉంటుంది.

ఆఁ...చాల్లే నోర్ముయి. కోడలుకి గౌరవం ఏమిటి? ఓ! గొప్ప వేదాంతం చెప్పేవు. గౌరవం అన్న పదానికి అర్థం తెలీదమ్మా నీకు. గౌరవం అంటే ప్రేమ, అభిమానం, ఆదరణాను. కాళ్ళు కడిగి నీళ్ళు నెత్తి మీద జల్లుకోవడమే అనుకుంటున్నావు. ఒక్కొక్క మాటకి చాలా అర్థాలు ఉంటాయి. అర్థం తెలీకుండా మాట్లాడటం అవివేకం, మూర్ఖత్వమూను. అమ్మా ఇకనైన జాగ్రత్తగా ఉంటే మంచిది, చిరాకుగా అన్నాడు రాజేశ్వరరావు.

అవునురా! మీరంతా చదువుకున్నవాళ్ళు మీపాటి చదువులు మేము చదవలేదు. మీవన్నీ ఈకాలపు చదువులు, ఇంకా రెట్టించింది కాంతమ్మగారు.

ఆ! ఆ! అవునవును మా పుట్టింటి వారు పెట్టిన వస్తువులన్నీ నేను అమ్మేసుకున్నాను, నీ నగలుకూడా ఇవ్వు అమ్మేస్తాను అని కోడలిని అడగడం పూర్వకాలపు పద్ధతులు కాబోలు.

ఎవరు యిచ్చేయమన్నారు నగలు, నాణ్యాలు ఇవన్నీ? మిమ్మల్ని ఉద్ధరించడానికే వచ్చా, నాకోసం ఏమికాదు. మీ చదువులు మీ తిళ్ళు అన్నీ మీకోసమే యిచ్చేసాను ఎదో మనసు ఉండబట్టక ముసలిదానిని అనుకున్నాను. అంతేకాని నీ పెళ్ళాం ఒంటిమీదవి ఇచ్చేయ మనలేదు. అయినా మీరేం తెలివి తక్కువ వెధవలుకారుగా! ఇవ్వమంటే ఇవ్వడానికి అంటూ కుర్చీలో కూర్చుంది కాంతమ్మ.

మళ్ళీ రెట్టించాడు కొడుకు రాజేశ్వరరావు. నీ ఒంటి మీద కాసు బంగారమైనా లేదుకదా! నీ కోడలికి యున్నాయని సంతోషించలేవా? ఇంకా మట్టిపోతలుంటే మరెంత సాధించెదానవో! నువ్వు పెట్టింది తులం బంగారమైనా లేదు, ఒకళ్ల సొమ్ము అడగడానికి నీకు నోరెలా వచ్చిందమ్మా? ఇలా మాటిమాటికి జట్టీలు పెడితే ఇచ్చేస్తారు, ప్రాణం విసిగి అనుకుంటున్నావు.

అమ్మా! ఒక మాట చెప్తున్నాను విను. నా పెళ్లాం నీ ఇంట్లో నౌఖరీదికాదు. పెద్ద కొడుకు, కోడలు అంటే ఎంత గౌరవంగా చూడాలి. తోటివాళ్ళ ఇంట్లో చూడు, కొడుకు కోడళ్లు ఎంత ఆనందంగా ఉంటారో. ఇంట్లో అస్తమాను కొట్లాడుకోవడమే, అందరిచేత నువ్వు గయ్యాళి వనిపించుకోవడమె? ఇవ్వటికే ఊరందరు మీ అమ్మ గయ్యాళిగంప ఎంతసేపు కోడలిని రాసిరంపాన పెట్టడమేనా పని అని అడుగుతున్నారు. నాకెంత తలవంపులు. ఛీ ఛీ మనిషన్నాక ఒక పిసరు జ్ఞానంలేక పోతే ఎలాగ కుక్కకన్నా కనిష్టం! నువ్వు ఏదో మంచిదానివనుకుంటున్నావు. అమ్మా! ఇంటిలో వాళ్లు

బనియన్ల తయారింపులో
మా ప్రత్యేక తయారింపులు
★ గాయత్రి ఫైన్ _ సరైన కొలత
★ విస్పా ఫైన్ _ సరైన కొలత
★ T.N.H స్పెషల్ _ సరైన కొలత
★ హాంక్ కాంగ్ _ (రీ సైజు)
★ నైలాన్ బనియన్లు (రీ సైజు)
TRADE MARK
తయారించువారు:
ది నంజప్పా హొజాయిసరీస్ తిరుపూరు_2

మంచి అంటే సరిపోదు, ఊళ్లో వాళ్ళూ అనాలి. కాని, నువ్వేదో పెద్ద నోరు పెడితే భయపడతారనుకుంటున్నావు కాబోలు. భగవంతుడు ఇచ్చిన నోరుని సద్వినియోగ పరచాలి కాని యిలా వున్న గౌరవం చెడగొట్టుకొంటే రేపు ఎవ్వరూ తొంగైనా చూడరు మనింటి వేపు.

ఇంకా పిల్లలున్నారు. వాళ్ళకి రేపు పెళ్ళిళ్ళూ కావద్దూ! మరెవ్వరూ నీ ఇంటికి కోడలుగా పిల్లనివ్వరు. అసలు రహస్యం చెప్పేను, ఇకనైనా బుద్ధిగా యుండటం మంచిది. ఇక మాట్లాడలేనన్నట్టు అలసటగా కుర్చీలో కూర్చున్నాడు రాజేశ్వరరావు.

అవును, తల్లీదండ్రులకు బుద్ధి చెప్పవలసిన వాడివి నువ్వే. తప్పకుండా తల్లీదండ్రులు మూర్ఖులు, చేతకానివాళ్ళూ అయినప్పుడు తెలిసిన కొడుకులు నీతి చెప్పవచ్చు. "వయసు మీరినవారు వృద్ధులు కారు. తెలివి తేటలు యున్నవారే వృద్ధులు" అన్నారు వీరేశలింగం గారు అన్నారు కాంతమ్మగారు.

అన్నారన్నారు! మీ తెలివితేటలన్నీ పుస్తకాలలో చదివినవీను, నేర్చుకున్నదీను అంటుకున్నాడు జగన్నాధరావు.

బహే! యికసరిపోయింది! అమ్మకి తోడు అయ్యకూడా దెబ్బలాటకి దిగేదు. పుస్తకాలలో చదువకుండా ఒకరి వద్ద నేర్చుకోకుండా మాటలు రావు నాన్నా! పెద్దపెద్ద చదువులు చదివిన వాళ్ళకే తప్ప మిగిలిన వాళ్ళకి తెలివి తేటలుండవనుకోవడం శుద్ధ పొరపాటు. జట్కా తోలినవాడు, రిక్షా నడిపినవాడు సంసారాలు జెయ్యడం లేదూ? వాళ్ళకీ వున్నాయి తెలివి తేటలు అన్నాడు రాజేశ్వరరావు.

ఆ...ఆ... నీ డబ్బు ఏమీ మేము తినడం లేదు. పెద్ద పెట్టి పోషించిన వాడిలాగ మాట్లాడుతున్నా వేమిటి తనకూ నోరుందన్నట్టు మాటలాడేదు జగన్నాదం.

ఎందుకు తినడం లేదు. ఎవరన్నా వింటె నవ్వుతారు. కొడుకులు గడించిన డబ్బు తల్లిదండ్రులు తినక పైవాళ్ళూ తింటారా? తల్లిదండ్రులుని చూడనంత మూర్ఖుడునిగాను. మీ బాగుకోసమే ఈ ఊరు బదిలీ చేయించుకున్నాను ఎంతమంది వద్దన్నా! నాకొచ్చినజీతంలో నా ఖర్చులకు పోను మిగిలిందంతా యింటి ఖర్చులకే ఇస్తున్నాను. అన్నీ అమ్మేకదా ఖర్చు పెడుతున్నాది. ఎంత ఇచ్చినా చాలదు చాలదు అంటే ఎక్కడనుండి వస్తుంది. ఇంక దొంగతనానికి బయలుదేరాలి. సంసారంలో పొదుపు లేకపోతే ఇలాగే ఉంటుంది ఇల్లు. డబ్బు ఉన్నంతసేపు జమీందారులకంటే ఎక్కువ ఖర్చు పెడతారు. తల్లిదండ్రుల ఆస్తి పిల్లలకు ఒక్క కాని ఆయినా ఉందా? భగవంతుని దయవల్ల మేము సంపాదించుకున్న వుద్యోగాలు తప్ప పిత్రార్జితం ఏమిలేదు. దానికోసం ఎందుకా విరుచుకుపడ్డం.

అవునుర్రా మాకు బాగా బుద్ధి చెప్పేవు.

మీరింక పెద్దవాళ్ళు అయిపోయేరు. సంసారం చేయడం చేతకాకపోతే కొడుకు కోడలుకు వదిలేస్తే వాళ్ళే అన్నీ చూసుకుంటారు. హాయిగా మనమల్ని ఆడించుకొంటూ కృష్ణా, రామా, అంటూ కూచోక ఎందుకు ఈ శ్రమ. మికేదైనా లోపంచేస్తే పదిమందిలో మమ్మల్ని తిట్టండి. అంతేగాని చచ్చిన కాలంవచ్చినా ఈ వంట ఇల్లు వదలననడం మంచిదికాదు.

లక్ష్మి యుత్తమురాలు. మహాలక్ష్మిలాంటి కోడలు మంచిది కాబట్టి అత్తగారెన్ని మాటలన్నా తిండి పెట్టకపోయినా పెద్దవారు అని గౌరవం ఇస్తున్నాది. ఊళ్ళో అందరూ ఆ లక్ష్మి ఎంత మంచిది? మంచి ఇల్లాలు. ఆ అత్తగారు రాక్షసి ఏ పాపం చేసిందో ఈ యింటిలో కోడలుగా వచ్చింది అంటున్నారు. అందరిచేత చెడ్డదానివనిపించుకోవడం ఏమైనా బాగుందా? ఒక్కసారి యిరుగుపొరుగుల ఇళ్ళకి వెళ్ళు. అత్తగారు రాక్షసి, గయ్యాళిగంప, కొడుకు చేసుకున్న పుణ్యంవల్ల కోడలు వుత్తమురాలు దొరికింది అంటున్నారు. నీకు వాళ్ళ మాటలు పట్టింపులేదు కాబోలు. ఎవరు ఏమనుకున్నా నా నోరే నాకు ప్రధానం అనుకుంటున్నావు. నోరంటే ప్రపంచాన్నే జయించవచ్చునని భ్రమపడుతున్నావు. అమ్మా ఇకనైన నా మాటవిను. మొగవాడు వీధిలో తలెత్తుకు తిరగాలంటావా? గుమ్మం దిగితేచాలు! ప్రతివాళ్ళు యింటిలో కుక్కలలాగ రోజూ ఆ కొట్లాట ఏమిటి? అని అడుగుతున్నారు. మొగవాడికి ఊళ్ళో పరపతి లేకపోతే సంసారాలు ఎలా నడుస్తాయి?

ఏవండీ ఇక చాలించండి వుపన్యాసం. బాగా దంచేసారు వుపన్యాసం. అత్తగారు

సాటిలేని
TRADE MARK PANJU TEX
పంజుటెక్స్
పిటెక్స్ హీరో
హాంకాంగ్ ఫైన్
మరియు అనేక రకముల తయారింపులు
తయారించువారు:
ది పంజు టెక్స్‌టైల్స్
తిరుప్పూరు-638602.

ముసలికాలంలో ఓదో ఆర్థిక ఇబ్బందులవల్ల పిచ్చిగా వాగుతూ వుంటారు. అవన్నీ మీరు పట్టించుకోకండి అంది నవ్వుతూ లక్ష్మి.

చాల్లే, అమాయకురాలివి. మెల్లిగా మొగుడిని దెబ్బలాటకి పంపించి యిప్పుడు సబుబు చెప్పుతున్నావు అన్నాడు తాను నవ్వుతూ.

అదిగో అదే అనవద్దంటున్నాను. పదండి కాఫీకి వేళయింది. పద పద అంటూ తనూ వంటింటిలోకి దారి తీసాడు రాజేశ్వరరావు.

మరుసటి రోజునుండి కాంతమ్మగారు కొడుకు కోడలుతో దెబ్బలాట మానేసింది. ఇంకా ఎందుకు ముసలివాళ్ళం, చచ్చేకాలంలో వాళ్లు కాకపోతే మరెవరు చూస్తారు? అనిజ్ఞానోదయం తెచ్చుకుంది. వృద్ధాప్యంలో కొడుకు కోడలే గదా అని తెలిసికోగలిగింది. అప్పటి నుండి ఆమెకు కోడలు లక్ష్మి అంటే ఎంతో అభిమానంగా చూసేది.

చూసేవా లక్ష్మి, అత్తగారు చాలామారిపోయిందికదూ, కోటుతొడుక్కుంటూ అడిగేడు రాజేశ్వరరావు.

అవును మరి ఇదంతా కవిత్వపు భావం కాబోలు. మీ వుపన్యాసం బాగా ఫలించిందే అంది నవ్వుతూ లక్ష్మి.